RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
సోమవారం 13 అక్టోబర్ 2025
quicktodaynews.com


# “మద్యం మత్తు ముప్పు”

**”నిన్ను నువ్వు కోల్పోకు మద్యం మాయలో మునిగిపోకు”**

**మద్యం మత్తు మనిషి చిత్తుమత్తును మహాగమ్మత్తుగా భావిస్తున్న యువత!**

**సమాజం భవిష్యత్తు చీకటిలో మునిగిపోతోందా?**



**పాలకుర్తి అక్టోబర్ 12(క్విక్ టు డే న్యూస్ )**

:నిన్ను నువ్వు గుర్తుపట్టని మత్తు ఎనీ కుటుంబాన్ని చీల్చేసే వ్యసనం ఎనీ కలలను చిత్తుగా చేసేసే మాయా జాలం అదే%ొ% మద్యం.ఎక్కడ చూసినా “చిల్ బాస్ సరదాగా ఒక్క పెగ్” అనే మాటలు మారుమ్రోగుతున్నాయి. కానీ ఆ “సరదా” వెనుక దాగి ఉన్నది నిశ్శబ్దంగా చావుచెదరే జీవితమని యువత మరిచిపోతున్నారు. మద్యం కేవలం బాటిల్‌లో ఉండే ద్రవం కాదు ు అది ప్రాణాలను పీల్చే విషం.మద్యంలి : మానవత్వం ముంచే మంటగత కొన్నేళ్లుగా యువతలో పెరుగుతున్న మద్యం వ్యసనం ఆందోళన కలిగిస్తోంది. చదువుకునే వయసులోనే మత్తు బాట పట్టి, తల్లిదండ్రుల ఆశలు, సమాజం నమ్మకం, తమ స్వంత భవిష్యత్తు అన్నీ పాదాల కింద నలిపేస్తున్నారు.రోడ్డుప్రమాదాలు, హింసాత్మక సంఘటనలు, కుటుంబ విభేదాలు%ొ% వీటన్నింటి మూలకారణంగా నిలుస్తున్నది అదే మద్యం మత్తు.మద్యం మత్తు %-%లి మరణ గర్భపు మాయా ప్రపంచం“మద్యం తాగితే బాధలు మరిచిపోతాం” అని చాలామంది అంటారు. కానీ వాస్తవం వేరే! మద్యం బాధలను కాదు, జీవితాన్నే మరిచిపోవాలనిపించే స్థితికి నెడుతుంది.తాత్కాలిక ఉల్లాసం ఇచ్చే ఈ మత్తు, క్రమంగా మనిషి తీర్పు శక్తిని చెరిపేస్తుంది. రోజురోజుకూ శరీరాన్ని, మనసును, ఆత్మను బలహీనపరుస్తూ చివరికి పూర్తిగా కూల్చేస్తుంది.యువత %-% మార్గం తప్పుతున్న భవిష్యత్తుకలలతో, ఆశయాలతో నిండిన యువత, ఈరోజు మద్యం గ్లాస్‌లో భవిష్యత్తును ముంచుతున్నారు.ఒక్క క్షణం ఉల్లాసం కోసం మొదలైన తాగుడు, క్రమంగా జీవితానికి శాపంగా మారుతోంది.తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతుంటే, యువకులు మాత్రం “ఇది ఫ్యాషన్” అంటున్నారు.ఈ ధోరణి సమాజానికి ప్రమాద ఘంటిక. ఎందుకంటే యువతే దేశ భవిష్యత్తు. ఆ భవిష్యత్తు మత్తులో మునిగితే ు దేశం దారి తప్పుతుంది.మద్యం బానిసల ఇంట్లో మౌనం మాత్రమే మిగిలిందిఒక తండ్రి రాత్రి మత్తులో ఇంటికి వస్తే, ఒక తల్లి గుండె ముక్కలవుతుంది.ఒక కుమారుడు మత్తులో పడి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే, కుటుంబం చీకటిలో మునిగిపోతుంది.ఇది ఒక్క ఇంటి కథ కాదు ు అనేక ఇళ్లలో ప్రతిరోజూ పునరావృతమవుతున్న వాస్తవం.ప్రభుత్వం, సమాజం కలసి ఆలోచించాలి మద్యం అమ్మకాలపై పన్నులు పెంచడం మాత్రమే పరిష్కారం కాదు.పాఠశాలల నుండి కాలేజీల దాకా వ్యసనాలపై అవగాహన కార్యక్రమాలు, సైకలాజికల్ కౌన్సెలింగ్ తప్పనిసరి చేయాలి.తాగినవారిని తప్పుపట్టడం కంటే వారిని తప్పు మార్గం నుండి బయటకు తీయడం సమాజం బాధ్యతగా భావించాలి.మత్తు కాదు మానవత్వం కావాలిసరదా కోసం కాదు, సద్వినియోగం కోసం జీవించాలి.మద్యం గ్లాస్‌లో ఆనందం లేదు ు తల్లిదండ్రుల చిరునవ్వులోనే ఆనందం ఉంది.తాత్కాలిక మత్తు మనిషిని మృగముగా మారుస్తుంది, కానీ శాంతి, సృజనాత్మకత, క్రమశిక్షణ మాత్రమే మనిషిని మహానుభావుడిగా చేస్తాయి.మద్యం మనిషిని నశింపజేసే నిశ్శబ్ద బాణం.ఇప్పుడు మేలుకోవాల్సిన సమయం వచ్చింది.మద్యం మత్తులో కాదు, మంచి కలల మత్తులో మునిగిపోవాలి.మద్యం గ్లాస్‌ను పక్కనపెట్టి, జీవిత గమ్యాన్ని గట్టిగా పట్టుకోండి.అదే నిజమైన మహాగమ్మత్తు..!


## టెట్ పరీక్షలో భారీ మార్పులు పరిశీలనలో విద్యాశాఖ

**పాలకుర్తి అక్టోబర్ 12 (క్విక్ టు డే న్యూస్):**

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్ )లో భారీ మార్పులకు విద్యాశాఖ సిద్ధమవుతోంది. అభ్యర్థుల ప్రత్యేకత, సబ్జెక్టు పరిజ్ఞానాన్ని సమగ్రంగా అంచనా వేసే విధంగా పేపర్ల నిర్మాణం పునర్వ్యవస్థీకరణపై అధికారులు చర్చలు జరుపుతున్నారని సమాచారం.తాజా ప్రతిపాదనల ప్రకారంపేపర్-1 : ప్రాథమిక స్థాయి (ఎస్ జి టి ) అభ్యర్థుల కోసం.పేపర్-2 : సామాజిక శాస్త్ర విభాగానికి.పేపర్-2 : గణిత విభాగానికి.పేపర్-2: సైన్స్ విభాగం (భౌతిక శాస్త్రం ం జీవశాస్త్రం)కు.పేపర్-3 : భాషా విభాగాల (లాంగ్వేజ్ పండిట్స్ ) కోసం.ప్రతి సబ్జెక్టుకు వేరు వేరు పేపర్లు నిర్వహించే అవకాశంపై అధికారులు పరిశీలన చేస్తున్నారు. దీనివల్ల అభ్యర్థులు తమ సబ్జెక్టు పరిజ్ఞానం ఆధారంగా స్పష్టమైన అర్హత సాధించే వీలుంటుందని అధికారులు భావిస్తున్నారు.తదుపరి సమావేశంలో ఈ ప్రతిపాదనలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి.

## జనగామ సబ్‌జైల్లో రిమాండ్ ఖైదీ మృతి కుటుంబ సభ్యుల ఆవేదన

**జనగామ, అక్టోబర్ 12 (క్విక్ టు డే న్యూస్):**



జనగామ సబ్‌జైలులో రిమాండ్‌లో ఉన్న ఖైదీ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన జిల్లాలో కలకలం రేపింది. సింగరాజుపల్లికి చెందిన మల్లేష్ కొట్టుకున్న కేసులో రిమాండ్‌లో ఉండగా నిన్న సబ్‌జైలు లోపల బ్లీచింగ్ పౌడర్ తాగినట్లు సమాచారం.

జైలు సిబ్బంది విషయం గమనించి వెంటనే మల్లేష్‌ను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆయన ఈరోజు మృతిచెందాడు.ఈ ఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. “జైలు అధికారులు మా అన్నను చంపారు” అంటూ సబ్‌జైలు ముందు ధర్నాకు దిగారు. బాధిత కుటుంబ సభ్యులు జనగామ డీసీపీకి ఫిర్యాదు చేశారు.ఇక ఈ ఘటనపై పోలీసు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఎంజీఎం ఆసుపత్రి మోర్చురీకి తరలించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే బాధాకరం

**-మూడు రాజకీయ పార్టీలు మూడుముక్కలాట**

**చిట్యాల అక్టోబర్ 12(క్విక్ టుడే న్యూస్):**

42 శాతం రిజర్వేషన్ల పైన మూడు రాజకీయ పార్టీలు మూడు ముక్కలాట ఆడుతున్నాయని తెలుగుదేశం పార్టీ చిట్యాల మండల అధ్యక్షులు కొంపెల్లి అశోక్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మేము చేయాల్సింది చేసాం ఇక చేయాల్సింది బిజెపి ప్రభుత్వం అని బిజెపి పార్టీ బీసీ కులగణలో ముస్లింలు ఉన్నారని అందుకే ఇవ్వలేదని బి ఆర్ఎస్ పార్టీఆర్ఎస్ పార్టీ గోడ మీద పిల్లి లా ఎటు తెలుసుకోలేకపోతుందని ఆయన అన్నారు. బీసీలకు అన్ని విధాల న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో న్యాయం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలకు 78 ఏళ్లుగా అన్ని రంగాల్లో అణిచివేత గురిచేస్తూ విద్యా వైద్యం ఉపాధి రంగాలతో పాటు రాజకీయ రంగంలో జనాభా నిష్పత్తి ప్రకారం వనరులు రాకుండా రాజకీయ అధికారం లేకుండా స్వతంత్ర భారతంలో అణిచివేసేందుకు జరిగే కుట్రలో భాగమే అని బీసీ కులాల పోరాట ఫలితంగా 42 శాతం బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తెచ్చిందని తెలుగుదేశం పార్టీ చిట్యాల మండల అధ్యక్షులు కొంపెల్లి అశోక్ గౌడ్ కొంపెల్లి అశోక్ అన్నారు. రోజున హైకోర్టు ఇచ్చిన తీర్పు చూస్తే బీసీ రిజర్వేషన్లపై తీర్పు ఇచ్చింది రెడ్డి ప్రభుత్వం అడ్డుకుంటుంది రెడ్డి జాగృతి అని స్పష్టంగా అర్థమైంది ఇప్పటికైనా ఈ అగ్రవర్ణం పార్టీలకు చెంచాలుగా మారిన కొందరు బీసీ నాయకులు సోది తెచ్చుకోవాలని కొంపెల్లి అశోక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 9 నిలబడదని రాజకీయ పునరీకి కరణ ద్వారానే మాత్రమే సాధ్యమని తెలిసిన కాలయాపన చేస్తూ అట్టే రిజర్వేషన్ హైకోర్టులో రావడానికి కారణం కాంగ్రెస్ తో పాటు దోపిడీ అగ్రవర్ణ పార్టీలని ఇది ముమ్మాటికి బీసీల ఆత్మగౌరవం బీసీ




సమాజంపై జరుగుతున్న దాడి అని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ 42 శాతం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ చేర్చితేనే రక్షణ ఉంటుందని తెలిపిన ఈ దోపిడీ అగ్రవర్ణ పాలక ప్రతిపక్ష పార్టీలకు హైకోర్టు తీర్పు చీమ కుట్టినట్లు కూడా వివరించాయని ఈ కుట్రలో ఫలితమే తీర్పు అని రాబోయే రోజుల్లో బీసీలపై జరుగుతున్న మోసాన్ని తెలుసుకొని బీసీ ప్రజలు ముందడుగు వేయాలని ఆయన అన్నారు


# మౌనం వెనుక మతలబు ఏంటి?

**-వార్తా కథనాలకు స్పందించని పరవాడ తాసిల్దార్!-అక్రమ రేకుల షెడ్డు తొలగించలేని వైనం!**

**ముడుపులు మట్టినట్లు వస్తున్న ఆరోపణలు నిజమేనా?**

**-లేకపోతే బూడిద గుమ్మడికాయ అడ్డగింత?**






**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో.(క్విక్ టుడే న్యూస్):**

అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన. ఇ. భోనంగిలో ఫ్లాట్ నెంబరు 326. దీని మీద క్విక్ టుడే న్యూస్ పేపర్లు ప్రజలకు తెలిసేలా వార్త కథనం విచక్షించింది. కానీ ఈ వార్త కథనానికి కూడా స్పందించలేని పరవాడ తాసిల్దార్. దీన్ని బట్టి చూస్తే వాస్తవాలు నిజమే అనిపిస్తున్నాయి. కాసుల వర్షం తాసిల్దార్ కి ముట్టినట్టే. అందుకే పరవాడ తాసిల్దార్ మౌనం వహిస్తున్నారు. తలయర్లు, వీఆర్వో చేతిలో నుంచి కాసుల వర్షం తాసిల్దార్ కురిపించింది. అందుకే గవర్నమెంట్ ల్యాండ్ ఐదు కోట్లు విలువచేసే. భూమిని కబ్జాకు గురైన ఏమీ ఎర్రగనట్టుగా. తెలిసి తెలియనట్టుగా. గుంటనక్కల దాక్కున్న తాసిల్దార్. దీని మీద లోకాయఎత్తులో కంప్లైంట్ ఉన్నా సరే. నాకేం భయం లేదంటూ వ్యవహరిస్తున్న తాసిల్దార్. తదుపరి అంశం కింద. ఆర్డిఓ కంప్లైంట్ జారీ చేయగా. ఎటువంటి స్పందన లేకపోవడంలో. అనకాపల్లి జిల్లా కలెక్టర్ ప్రజా వేదిక ఫిర్యాదు సమావేశంలో అర్జీ లేక కలెక్టర్ వారికి సమకూర్చడం జరిగింది. మరి ఎంతవరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. ఒకపక్క ప్రభుత్వం ప్రభుత్వ భూములు కాపాడాలని ఎన్నోసార్లు ప్రకటన ద్వారా తెలిపింది. కానీ మరోపక్క పరవాడ రెవెన్యూ తాసిల్దారు. ఇంత దారుణానికి వరి కడుతున్నారు. ప్రభుత్వ భూములు ప్రభుత్వం ప్రజల వద్ద కొంటుంది. కానీ ఇక్కడ ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు చేతిలో మాయమైపోతున్నాయి. మరి ఎందుకు ఇలాంటి వాళ్ల మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. కాగా అధికారులు కూడా ఎందుకు ఈ అధికారుల మీద చర్యలు తీసుకోవడం లేదు. ప్రభుత్వాన్ని తప్పు. లేక. ప్రభుత్వం ఉద్యోగం చేస్తున్న అధికారులు తప్పు. అని ప్రశ్నిస్తున్న ప్రజా సంఘాలు.. మార్పు అనేది. ఇప్పటివరకు రానే రాలేదు! అందుకే రియల్ ఎస్టేట్ బ్రోకర్లు దర్జాగా ప్లాట్ నెంబరు 326. కబ్జా చేసి . నిర్మాణం చేపట్టి తిరిగి . అమ్మకాలు జరుపుతున్నారు. ఇవే కాకుండా ఎప్పుడో గతంలో ప్రభుత్వం నిషేధించిన ప్లాట్ నెంబర్లు అన్ని. వెరిఫై చేసి. ఎవరైతే అక్రమంగా కట్టిన. వాటిని ధ్వంసం చేసి.తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని. ప్రజలు ప్రజా సంఘాలు గగ్గోలు పెడుతున్నారు.

# డీఎస్సీ నోటిఫికేషన్ ఇప్పట్లో కష్టమే!

**ఉపాధ్యాయ నియామకాలపై సందిగ్ధత మిగులు టీచర్లు 21 వేల మంది**

**టీచర్ల కొరత ఉనాడీఎస్సీ ఆలస్యం తప్పదా?రాష్ట్రంలో మిగులు ఉపాధ్యాయులు 21,140 మంది 7,364 పాఠశాలల్లో టీచర్ల కొరత.**

**పాలకుర్తి అక్టోబర్ 12 (క్విక్ టు డే న్యూస్ ):**

రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామకాలపై వేలాది మంది అభ్యర్థులు ఎదురు చూస్తున్నా, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల ఇప్పట్లో సాధ్యంకాదని తెలుస్తోంది. విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థి%-%ఉపాధ్యాయ నిష్పత్తి ఆధారంగా చూస్తే, రాష్ట్రంలో ఇప్పటికే టీచర్లు మిగులు ఉన్నారని ప్రభుత్వం గుర్తించింది.విద్యాశాఖ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో మొత్తం 24,227 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అందులో 12,994 పాఠశాలల్లో 21,140 మంది ఉపాధ్యాయులు మిగులు కాగా, మరోవైపు 7,364 పాఠశాలల్లో 15,611 మంది టీచర్ల కొరత ఉన్నట్టు గుర్తించారు.్నఉపాధ్యాయుల సంఖ్య విద్యార్థుల కంటే ఎక్కువప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నం. 25 ప్రకారం, రాష్ట్రానికి అవసరమైన ఉపాధ్యాయుల సంఖ్య 99,076 మాత్రమే. అయితే ప్రస్తుతం 1,04,605 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. అంటే సుమారు 5,529 మంది అదనంగా ఉన్నారు.స్థాయి వారీగా వివరాలుప్రాథమిక పాఠశాలలు (16,448):పనిచేస్తున్న ఉపాధ్యాయులు - 40,571 %మిగులు %-% 11,232 (9,221 పాఠశాలల్లో)కొరత %-% 2,528 (2,009 పాఠశాలల్లో)ప్రాథమికోన్నత పాఠశాలలు (3,102):పనిచేస్తున్న ఉపాధ్యాయులు %- 12,823%మిగులు ,144 (1,519 పాఠశాలల్లో)కొరత 7,091 (2,399 పాఠశాలల్లో)ఉన్నత పాఠశాలలు (4,677):పనిచేస్తున్న ఉపాధ్యాయులు - 51,211%మిగులు %-% 7,764 (2,254 పాఠశాలల్లో)కొరత 5,992 (2,956 పాఠశాలల్లో)నియామకాలపై సందిగ్ధతఇటీవలి కాలంలో సుమారు 3,844 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇచ్చినప్పటికీ, ప్రతినెలా ఉద్యోగ విరమణలు కూడా కొనసాగుతున్నాయి. అయినప్పటికీ, ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం డీఎస్సీ ద్వారా కొత్త నియామకాలు ఇప్పట్లో ఉండే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. ఉపాధ్యాయులు మిగులు ఉన్న ప్రాంతాల నుంచి కొరత ఉన్న చోట్లకు సర్దుబాటు పద్ధతిలో బదిలీలు చేసి అవసరాలను తీర్చడమే ప్రభుత్వం యోచిస్తున్నది.అభ్యర్థుల్లో నిరాశరాష్ట్రంలో పదివేల వరకు ఖాళీలు ఉన్నప్పటికీ, ప్రభుత్వ వైఖరితో ఉపాధ్యాయ అభ్యర్థులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. వారు త్వరితగతిన కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యం**

# అచ్చంపేట బీసీ జేఏసీ ఏకగ్రీవంగా కమిటీ ఏర్పాటు

**అచ్చంపేట,అక్టోబరు 12 (క్విక్ టు డే న్యూస్)**

: రాష్ట్రం లో వెనుకబడిన కులాలకు (బీసీలు) పూర్తి స్థాయిలో రాజ్యాధికారాన్ని సాధించడమే లక్ష్యంగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో బీసీ కులాల జాయింట్ యాక్షన్ కమిటీ (బీసీ జేఏసీ)ని ఏర్పాటు చేశారు. స్థానిక పటేల్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో బీ సీ ల నేతలు ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశానికి అన్ని బీసీ కుల సంఘాల పెద్దలు, మేధావులు, ఉద్యోగులు, విద్యార్థి నాయకులు, రాజకీయ బీసీ నేతలు హాజరయ్యారు. సమావేశంలో ఏకగ్రీవంగా అచ్చంపేట బీసీ జేఏసీ ఏర్పాటుపై సమ్మతిచ్చారు.కమిటీ ముందున్న ప్రధాన లక్ష్యాలుబీసీ జేఏసీ ముఖ్యంగా విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థలు, అసెంబ్లీ, లోక్‌సభ స్థాయిల్లో బీసీ అభ్యర్థుల గెలుపు ఖాయంగా ఉండేలా కార్యాచరణ రూపొందించనుంది.నూతన కమిటీ ఎన్నికఈ సందర్భంగా అచ్చంపేట బీసీ జేఏసీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు: సాదే రాజుగౌరవ సలహాదారులు: వేణుగోపాల్, గణపతి, ఎంఎం గౌడ్అధ్యక్షుడు: మండికారి బాలాజీప్రధాన కార్యదర్శి: కశన్న యాదవ్‌కోశాధికారి: డ్యాగ్ అనిల్ కుమార్‌కో-కన్వీనర్లు:కేతేపల్లి వెంకటేష్, బీసం ఆంజనేయులు, భైరమోని గౌరీ శంకర్, పులిజాల రమేష్, రంగినేని రవీందర్, ఎలిమినేటి వెంకటేష్, సీతారాల శివచంద్ర, కందుకూరి నాగరాజు, మినుగా బోయ మల్లేష్, గోలి శ్రీనివాసులు, సారంగి శివ, గండు శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ (నాయి బ్రాహ్మణ), మాధవచారి, పెనిమిళ్ల వెంకటేష్, గొర్ల హరీష్, బెల్లి యాదగిరి, జగదీష్ గౌడ్, వెంకటేష్ (శాలివాహన), కిట్టు (మున్నూరు కాపు), సుల్తాన్.నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ “బీసీ సమాజాన్ని రాజకీయంగా బలోపేతం చేయడం, సామాజికంగా ప్రాధాన్యాన్ని పెంచడమే తమ కృషి దిశ గా కలిసి పని చేయాలనినేతలు తెలిపారు.





RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
సోమవారం 13 అక్టోబర్ 2025
quicktodaynews.com


# పోరాట దిశగా బీ సీ లు

**పినపాక ఆర్ సీ అక్టోబర్ 12, క్విక్ టు డే న్యూస్.**

అనుకున్నట్టే అయింది.. బీసీ రిజర్వేషన్ అర్ధాంతరంగా ఆగింది. ఇక ఆ బిల్లును ఎవరూ కదపలేరు. ఎక్కడ వేసిన గొంగళి అన్నట్టే పడిఉంటుంది. అసెంబ్లీలో బీజేపీ మద్దతు ఇచ్చి ఆనక పార్లమెంట్లో ఎందుకు మౌనంగా ఉండిపోయింది..? బీజేపీకి ! తోడుగా బీఆర్ఎస్ పార్టీ ఉంటోందని అంటున్నారు. అక్కడే ఉంది అసలు కిటుకు..? ఎందుకంటే పాలక వర్గంలో ప్రధాన మంత్రి పదవుల్లో ఉంది వాళ్లే కాబట్టి. కొన్నేళ్లుగా ప్రభుత్వాలను నిర్వహిం చింది అగ్రకులాలే. ఇప్పుడొచ్చి మాకు పెత్తనం ఇవ్వాలని, బీసీ లకు రాజ్యాధికారం కావాలే అంటే అంత తెలికగా వచ్చేస్తాదా అని బీసీల్లోనే కొందరు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఊరికే వచ్చే సిందా..? కొన్నేళ్ల పోరాటం.. ఎంతో మంది బలిదానాలు చేసు కుంటే.. సబ్బండ వర్గాల ప్రజలతో ఉద్యమం ఎంతో తీవ్ర రూపం దాల్చితే, చివరికి ఉద్యమ నేత చావుబతుకుల్లో ఉన్నాడని తెలిసి అప్పుడు కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే రాష్ట్రం ప్రకటిం చింది. తర్వాత పాలనా పరిస్థితులను పక్కన పెడితే... ఇందులో బీసీ రిజర్వేషన్ గొడవ ఏపాటిదని పరిశీలకులు అంటున్నారు. ఏ రోజు కూడా బీసీలకు ఇంత రిజర్వేషన్ కల్పించాలి. అంత రిజర్వే షన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారా..? కుల మతాలు, పార్టీలకు అతీతంగా మేమంతా ఒక్కటేనని ఐక్యత చాటారా..?? ప్రభుత్వ, ప్రయివేటు రంగ సంస్థల్లో పనిచేస్తున్న బీసీ సోదరసోదరీమణులు ఎక్కడికి పోయినట్టు..? ఉద్యమంలో వారిని కలుపుకునిపోరా..? బీసీల అగ్ర నాయకత్వం ఏంచేస్తోంది.. సబ్బండ వర్గాలు ముందుకు రావాలి. వారిని ముం దుకు నడిపించడానికి అగ్ర నాయకులు నాయకత్వం వహించాలి.! ఇవేవీ లేవు కానీ బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపాలని గొడవ చేస్తున్నారు. రిజర్వేషన్ బిల్లు కోర్టు మెట్లు కూడా ఎక్కింది. అయినా మోక్షం కలగలేదు. అన్నీ అవాంతరాల మధ్య బీసీ రిజ ర్వేషన్ బిల్లు తీరా డైలమాలో పడింది. దీనంతటికి కారణం ఏం అ ఉన్నది తెలియడం లేదు. ఈసారి బిల్లు పాసవుద్దీ అని అందరూ అనుకొని ఆశతో ఎదురుచూస్తున్న క్రమంలో హఠాత్తుగా ఏదో ఒక కారణం అడ్డుపడుతోంది. ఇదంతా రహస్య కుట్రదారుల పనా.. లేకపోతే బిల్లు పాస్ గాకుండా కుట్రదారులకు ఉప్పందించేందుకు! కొందరు కోవర్టులుగా పనిచేస్తున్నారా..? అనే అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.




'అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్నట్లుగా బీసీ రిజర్వేషన్ బిల్లు అనేక అడ్డంకుల మధ్య కొట్టు మిట్టాడుతోంది. మొత్తంగా బీసీ ఉద్యమం రాజుకుంటోంది.. రిజర్వేషన్ బిల్లు అందర్నీ ఒకతాటి మీదికి తీసుకొస్తోంది. ఇక ఉద్యమం ఉధృతం కాబోతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి.

# సైనిక్ స్కూల్ ప్రవేశాల నోటిఫికేషన్



राष्ट्रीय परीक्षा एजेंसी
National Testing Agency
Excellence in Assessment
(उच्चतर शिक्षा विभाग, शिक्षा मंत्रालय, भारत सरकार के तहत एक स्वायत्त संगठन)
(An Autonomous Organization under the Department of Higher Education, Ministry of Education, Government of India)

PUBLIC NOTICE
10.10.2025

Harivillu Foundation

Inviting Online Application for All India Sainik Schools Entrance Examination (AISSEE)-2026

The Sainik School Society (SSS) has entrusted the responsibility of conducting the All India Sainik School Entrance Examination (AISSEE-2026) for admission to Class VI and Class IX in Sainik Schools/New Sainik Schools across the country, for the academic year 2026-27.

The schedule of All India Sainik School Entrance Examination (AISSEE-2026) is as follows:

| | |
|---|---|
| Online submission of application form | 10th October, 2025 to 30th October, 2025 (Upto 5.00 PM) |
| Exam fee | General/OBC(NCL)/Defence/Ex-servicemen: Rs. 850/-; SC/ST: Rs. 700/- |
| Last date of successful transaction of Fee | 31.10.2025 (Upto 11:50 PM) |
| Correction in Particulars | 02.11.2025 to 04.11.2025 |
| Pattern of Test | Multiple Choice Questions (MCQ) |
| Mode of Test | Pen & Paper (OMR Sheet based) |
| Duration of Test & Medium | Exam for admission to Class VI: 150 minutes – In 13 Mediums<br>Exam for admission to Class IX: 180 minutes – In English Medium |
| Date of Test | In the month of January, 2026 |
| Downloading of Admit Cards from NTA website | To be announced later on the website |
| Website(s) | https://exams.nta.nic.in/sainik-school-society/<br>https://nta.ac.in/ |
| Declaration of Results | Within 04 to 06 weeks after the exam |

The Scheme/duration/medium/syllabus of examination, eligibility criteria, list of Sainik Schools/New Sainik Schools and their tentative intake, reservation of seats, exam cities, passing requirements, important dates etc., relating to the exam are contained in the Information Bulletin hosted on https://nta.ac.in/ and/or https://exams.nta.nic.in/sainik-school-society/.

**The candidates and their parents are advised to keep visiting the NTA website for latest updates.**

Candidates are requested to fill the application form carefully and may read the detailed Information Bulletin for AISSEE 2026 before applying. Candidate should apply online only at https://exams.nta.nic.in/sainik-school-society/ between 10.10.2025 and 30.10.2025. The exam fee is also required to be paid online through payment gateway, using debit/credit cards or internet banking/UPI.

For any query or clarification, candidates can call NTA Help Desk at 011-40759000 (Call) or write to NTA at aissee@nta.ac.in (Email).

Director Exam (NTA)

हेल्पलाइन नंबर / Helpline Number: +91-11-40759000
वेबसाइट / Website www.nta.ac.in

**పాలకుర్తి అక్టోబర్ 12(క్విక్ టు దే న్యూస్ )**

:సైనిక్ స్కూల్ లో కొత్త విద్యార్థుల ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది.చివరి తేదీ: అక్టోబర్ 30, 2025 అర్హత: ప్రస్తుతం 5వ మరియు 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.ఆసక్తి కలిగిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు నిర్దిష్ట సమయానికి దరఖాస్తులు సమర్పించాలి.

# అంబులెన్స్ ఆలస్యం ఆటోలోనే గర్భిణీ ప్రసవం



**జనగామ అక్టోబర్ 12(క్విక్ టు దే న్యూస్ )**

:లింగాలఘనపురం మండలం లోని నెల్లుట్ల కనకలక్ష్మి అనే గర్భిణీ మహిళకు సడెన్ పురిటినొప్పులు రావడంతో అంబులెన్స్‌కి ఫోన్ చేశారు. కానీ ఆలస్యం కావడంతో ఆమెను ఆటోలో ఆస్పత్రికి తరలించడానికి ప్రయత్నించగా, నెల్లుట్ల వద్ద నొప్పులు తీవ్రమయ్యాయి.ఆ సమయంలో గర్భిణికి సహాయం చేసేందుకు ఆశా వర్కర్లు అరుణ, పుష్ప, ఉమ ఫోన్ ద్వారా ఆటోడ్రైవర్‌కు సూచనలు ఇచ్చి, ఆటోను ఆపించారు. ఫలితంగా, కనకలక్ష్మికి మగబిడ్డకు సురక్షితంగా జన్మనిచ్చారు.తర్వాత తల్లి శిశువు ఇద్దరినీ ఆస్పత్రికి తరలించబడింది.

## యువత స్వశక్తితో ఎదగాలి :-

## మేడి హరికృష్ణ ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్



**నార్కట్ పల్లి, అక్టోబర్ 12 ( క్విక్ టుడే న్యూస్):**

యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూసే సమయాన్ని వృధా చేయకుండా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకునేందుకు కృషి చేయాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ అన్నారు. నార్కట్ పల్లి మండల కేంద్రంలోని యువకుడు ఏ. శ్రీశైలం ఏర్పాటుచేసిన వెన్నెల డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ యువకులు వ్యాపార రంగంలోకి దిగి స్వశక్తి తో ఎదగాలని అన్నారు.

# మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**నార్కెట్ పల్లి, అక్టోబర్ 12(క్విక్ టుడే న్యూస్)**

తజా మాజీ నార్కెట్ పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి పుట్టినరోజున తన ముఖ్యనేతలు తనమీద అభిమానంతో నిరుపేదలకు నిస్సహాయులకు బిక్షటన చేసేవారికి 100మంది అన్నదానం జరిపించారు. రవిచంద్ర మాట్లాడుతూ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఎంపీపీ గా వున్నపుడు నిరుపేదలకు ఎన్నో మంచి పనులు చేసారు, పేదల పక్షాన నిలపడిన నాయకుడు నరేందర్ రెడ్డి, అతని పుట్టినరోజున మనం స్వచ్ఛంద సంస్థ లో అన్నదానం జరిపించటం చాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో చిట్యాల రవిచంద్ర, వడ్డేపల్లి నాగరాజు,జానీ భాషపాక, పెరమళ్ళ రవి మల్లేష్, జిట్టా శంకర్,మంద రవి, లింగస్వామి,తదితరులు పాల్గొన్నారుద




# కస్తూర్బా విద్యార్థినులకు జెఎన్‌టీయూ దాతృత్వం 250 ట్రంక్ పెట్టెల పంపిణీ"

**మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ సేవలో జెఎన్‌టీయూ సహకారం.**

**గంటా రవీందర్ ఆధ్వర్యంలో కస్తూర్బా విద్యార్థుల చేతికి ట్రంక్ పెట్టెలు.జెఎన్‌టీయూ స్పాన్సర్ చేసిన 250 ట్రంక్ పెట్టెలు విద్యార్థినులకు అందజేత.డా. కల్నల్ బిక్షపతి చేతులమీదుగా విద్యార్థినులకు ట్రంక్ పెట్టెల పంపిణీ.**



**పాలకుర్తి, అక్టోబర్ 12 (క్విక్ టు దే న్యూస్):**

పేద మరియు ప్రతిభావంతమైన బాలికల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల విద్యార్థినులపై జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టీయూ) చూపిన దాతృత్వం ప్రశంసనీయమైంది.జెఎన్‌టీయూ వారు స్పాన్సర్ చేసిన 250 ట్రంక్ పెట్టెలను ఈ రోజు మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ద్వారా విద్యార్థినులకు అందజేశారు. ఈ సేవా కార్యక్రమం సంస్థ వ్యవస్థాపకులు గంటా రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమానికి ప్రధాన అతిథిగా డా. కల్నల్ బిక్షపతి హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణ, కష్టపడి చదవడం, ఉన్నత లక్ష్యాలు సాధించడం ద్వారా తమ భవిష్యత్తును సుస్థిరం చేసుకోవాలని ఆయన సూచించారు.గంటా రవీందర్ మాట్లాడుతూ, "పేద విద్యార్థులకు సహాయం చేయడం ద్వారా సమాజంలో విద్యాసమానత్వం సాధ్యమవుతుంది. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలి" అన్నారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా విద్యాలయ సిబ్బంది, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థులు కొత్త ట్రంక్ పెట్టెలను అందుకుని ఆనందం వ్యక్తం చేశారు.

## ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష

# ఎన్నికలపై గాంధీభవన్‌లో ఏఐసీసీ మీడియా సమావేశం

**ప్రజల ఎన్నికల ద్వారా నేతలను ఎంపిక చేసుకుంటోంది కాంగ్రెస్‌ఏఐసీసీ అబ్జర్వర్.గాంధీభవన్‌లో జిల్లా అధ్యక్ష ఎన్నికలపై సీనియర్ నేతల చర్చ. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యానికి కొత్త దిశ.గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నాయకత్వ ఎంపికలో ప్రజల హస్తం.**




**పాలకుర్తి , అక్టోబర్ 12 (క్విక్ టు దే న్యూస్)**

:ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా హైదరాబాద్ గాంధీభవన్‌లో ఏఐసీసీ అబ్జర్వర్ శక్తిసింగ్ గోయల్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా ప్రతినిధులు, అలాగే పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజలలోంచి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడం వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది.ఏఐసీసీ అబ్జర్వర్ శక్తిసింగ్ గోయల్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజల నుండి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడమేనని తెలిపారు. తెలంగాణలోని ప్రతి జిల్లాలో ఏఐసీసీ అబ్జర్వర్లు స్థానిక నాయకులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నారని చెప్పారు. తదుపరి బ్లాక్ మండల స్థాయి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల ఎంపిక కూడా ఇదే విధానంలో జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల ఎవరైనా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ఫారంను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ప్రతి అభ్యర్థితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించి, ఆ సమాచారాన్ని టీపీసీసీ మరియు ఏఐసీసీకి పంపిస్తామని వెల్లడించారు. పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజలతో పాటు ఉండే పార్టీ. పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడం పార్టీ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే మంచి ప్రక్రియ. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రజల అభిప్రాయాల ఆధారంగా నాయకత్వాన్ని ఎంపిక చేయడం ద్వారా పార్టీ పునాది మరింత బలపడుతుంది," అని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా స్థాయి నేతలు, యువజన ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ ఎస్పి స్టేజ్ 2 కు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు ప్రకటించిన

## సి ఎం రేవంత్ రెడ్డి




**నల్గొండ / తుంగతుర్తి అక్టోబర్ 12 (క్విక్ టుడే న్యూస్)**

మాజీ మంత్రి స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, నాయకులు వి హనుమంతరావు, ఎమ్మెల్యేలు మందుల సామేలు, ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఎంపీ లు కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీరారెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తుంగతుర్తి సూర్యాపేట ప్రాంతానికి దామోదర్ రెడ్డి చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని అన్నారు. కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ దాదాపు నాలుగు దశాబ్దాల పాటు కాంగ్రెస్ జెండాను ఎగరవేసిన గొప్ప నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డని సీఎం తెలిపారు. రాజకీయాల్లో ఈ రోజున ప్రతి ఒక్కరు ఆస్తులు సంపాదించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని కానీ రాంరెడ్డి దామోదర్ మాత్రం మనకు తండ్రినుండి వచ్చిన ఆస్తుల్ని పేదలకు పంచారని తన అత్తగారి కుటుంబం ఆస్తులు కూడా వేలాది ఎకరాలను ఇక్కడ తుంగతుర్తి ప్రజలకు దానం చేశారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాం రెడ్డి దామోదర్ రెడ్డికి సంతాపం తెలియజేయవలసిందిగా రాహుల్ గాంధీ సోనియాగాంధీ మల్లికార్జున ఖర్గ లు తెలిపారని,వారి తరఫున సర్వోత్తమ్ రెడ్డికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. దామోదర్ రెడ్డి కుటుంబానికి ఏఐసిసి అన్ని విధాల అండగా ఉంటుందని, గాంధీ కుటుంబం దామోదర్ రెడ్డి కుటుంబానికి సహాయం చేస్తుందని అన్నారు. ఎస్సారెస్పీ నీళ్లు కరువు ప్రాంతమైన తుంగతుర్తి కి తీసుకుని రావడంలో కీలకపాత్ర పోషించి ఈ కరువు ప్రాంతమైన ఫ్లోరైడ్ ప్రాంతమైన తుంగతుర్తిలో గోదావరి జలాలు తీసుకురావడానికి పాటుపడి ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ను ఒప్పించి నీళ్లు తీసుకొని వచ్చిన రామిరెడ్డి దామోదర్ రెడ్డి పేరును ఎస్ ఆర్ ఎస్ పి స్టేజ్ 2 కాలువకు పెడుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

సోమవారం 13 అక్టోబర్ 2025

quicktodaynews.com



## బీసీలకు రిజర్వేషన్ల నిలుపుదల పై నల్ల బ్యాడ్జీలతో నిరసన



మిర్యాలగూడ, అక్టోబర్ 12 (క్విక్ టుడే న్యూస్)

బీసీలకు స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్ లను నిలుపుదల చేయడాన్ని నిరసిస్తూ, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో, మిర్యాలగూడ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద, నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ మాట్లాడుతూ, బీసీలకు జనాభా దామాషా ప్రకారం, రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు నిలుపదల చేయడం దుదృష్ట కరం అన్నారు. రాజ్యాంగ పరంగా బిసీలకు రిజర్వేషన్లు కల్పించే వరకు, జేఏసీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ ప్రకటించి ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తిరుమలగిరి అశోక్, కోలా సైదులు ముదిరాజ్, మురళి యాదవ్, దాసరాజు జయరాజ్, నల్లగంతుల నాగభూషణం, గుడిపాటి కోటయ్య నాయుడు, భాస్కర్, సత్యనారాయణ, రంజి బాబు, తోట వెంకటేశ్వర్లు, మల్లో సైదాచారి, ఈశ్వర చారి, క్రాంతి శ్రీనివాస్, తన్నీరు పాండు రంగయ్య, ఓగుల సైదులు గౌడ్, పసుల కాశ యాదవ్, లక్ష్మీనారాయణ, రిబ్బ రాంబాబు, పానుగంటి హరికిషన్, ఉపేందర్, వెంకటేశ్వర్లు, పగిలి సైదయ్య, గంగుల బిక్షం, సోమలింగం తదితరులు పాల్గొన్నారు.ధ

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు



మాడుగులపల్లి, అక్టోబర్ 12 (క్విక్ టుడే న్యూస్)

ఆదివారం తెల్లవారుజామున కల్వలపాలెం నుండి ఉప్పు నూతల నాగరాజు, చిట్యాల ప్రవీణ్, చిట్యాల సురేష్ పాలేరు వాగు నుండి, అక్రమంగా ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా, ఇసుక రవాణా చేస్తున్నారాని, పోలీసులకు నమ్మదగిన సమాచారం మేరకు, వెంటనే మూడు ఇసుక ట్రాక్టర్లను ఇసుకతో సహా పట్టుకొని, పోలీస్ స్టేషన్ కు ట్రాక్టర్ లను తరలించి, ట్రాక్టర్ యజమానుల పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై కృష్ణయ్య తెలిపారు.ధ

## ఒక్క చుక్క పిల్లల భవిష్యత్తుకు బాటలు!

### నాచారంలో పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న ...బిజెపి సీనియర్ నేత రాగిరి మోహన్ రెడ్డి



నాచారం అక్టోబర్ 12 (క్విక్ టుడే):

చిన్నారులను పోలియో బారిన పడకుండా కాపాడేందుకు చేపట్టిన పోలియో చుక్కల కార్యక్రమం ఆదివారం నాచారం డివిజన్‌లో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు రాగిరి మోహన్ రెడ్డి పాల్గొని చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పిల్లల ఆరోగ్యం అంటే దేశ భవిష్యత్తు. ఒక్క చుక్క చిన్నారి జీవితానికి కవచం. ప్రతి తల్లి తండ్రి ఈ కార్యక్రమాన్ని తమ బాధ్యతగా తీసుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### ఘనంగా పాలకుర్తి క్యాంపులో 'సంఘటన్

## సృజన్ అభియాన్' కాంగ్రెస్ అంతర్గత ప్రజాస్వామ్యం పై దృష్టి"

పాలకుర్తిలో ఘనంగా సృజన్ అభియాన్.

జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలకు ముందస్తు కార్యక్రమం.

అబ్జర్వర్లు వ్యక్తిగత అభిప్రాయ సేకరణలో పాల్గొన్నారు.

"క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకత్వం కోసం సీక్రెట్ అభిప్రాయ సేకరణ".







పాలకుర్తి,అక్టోబర్ 12(క్విక్ టు డే న్యూస్ ):

జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా "సంఘటన్ సృజన్ అభియాన్ %-% తెలంగాణ" కార్యక్రమం పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ప్రజలలోనుంచి నాయకులను ప్రజల ద్వారానే ఎంపిక చేయడం, కాంగ్రెస్ పార్టీ లోని అంతర్గత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ అబ్జర్వర్లు శంకర్, ఎం.డి. అవేజ్, శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కూడా జిల్లా అధ్యక్షుల దరఖాస్తులను అబ్జర్వర్లకు అందజేశారు. అబ్జర్వర్లు పేర్కొన్నది %-% "ప్రజలలోనుంచి ప్రజానాయకులను ఎంపిక చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం. ప్రతి స్థానిక నాయకుడితో చర్చ చేసి అభిప్రాయాలను సేకరిస్తూ, టీపీసీకి ఏఐసీసీకి అందిస్తాం. ఈ విధానం పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తుంది."యశస్విని రెడ్డి మాట్లాడుతూ "నాయకత్వం ప్రజల అంగీకారం, అభిప్రాయంతో ఉండే నిజమైన ప్రజాస్వామ్యానికి ప్రతీక. 'సంఘటన్ సృజన్ అభియాన్' ద్వారా కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుంది." అని తెలిపారు. కార్యక్రమం అనంతరం దరఖాస్తు ఫారమ్‌లను విడుదల చేసి, జిల్లా స్థాయి నాయకులతో వ్యక్తిగత అభిప్రాయ సేకరణ కొనసాగించబడింది. పాలకుర్తి నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు అనుబంధ సంఘాల ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా ముగించారు.



## గ్రామీణ వైద్యులు తమ పరిధిని మించి వైద్యం చేయరాదు

### బందనకంటి ద్రోణాచారి

మిర్యాలగూడ, అక్టోబర్ 12 (క్విక్ టుడే న్యూస్)

సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం, మిర్యాలగూడ మండల నెలవారి సర్వసభ్య సమావేశం, ఆదివారం నాడు సంఘ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు ద్రోణాచారి మాట్లాడుతూ, గ్రామీణ వైద్యులు తమ పరిధి నుంచి వైద్యం చేయరాదని, ప్రధమ చికిత్స మాత్రమే చేయాలని, అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిధిలోనే వైద్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలొ పాల్గొన్న వైద్యులకు, వైద్యురాలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఈసీ మెంబర్ మునీర్, డివిజన్ అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్, కార్యదర్శి రవి, నిడమనూరు అధ్యక్షులు ప్రభాకర్, మిర్యాలగూడ మండల కార్యదర్శి మచ్చ లక్ష్మణ్, మిర్యాలగూడ మండల ట్రెజరర్ మదీహా మునీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్నం రమేష్ బాబు, వేణు, అంజి, గౌస్ పాషా, మస్తాన్, శ్రీను, సిద్ధిక్, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కుక్కల స్త్వైరా విహారం భయాందోళనలో గ్రామ ప్రజలు



మాడుగులల్లి, అక్టోబర్ 12 (క్విక్ టుడే న్యూస్)



మండలంలోని కుక్కడ గ్రామంలో కుక్కలు అధికంగా సంచరిస్తున్నాయి. ప్రస్తుతం కుక్కల దాడిలో గాయపడిన వ్యక్తిలు రెబిస్ వ్యాధి సోకి, వ్యాధి లక్షణాలతో మెల్ల, మెల్లగా తన యొక్క ఆరోగ్యం క్షీణించి మరణిస్తున్న విషయం అందరికి తెలిసిందే, కాలనీ లలో చిన్న పిల్లలను విచక్షణా రహితంగా కుక్కలు గుంపులుగా చేరి, పిల్లలను పీక్క తింటున్న వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయం తెలిసిందే, కావున గ్రామంలో ఎక్కడ చూసినా కుక్కలు అధికంగా కనపడటం వలన ప్రజలు ఇంట్లో నుండి, నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయడం కోసం, బయటికి వెళ్లాలంటే భయపడుతున్నారు. కావున గ్రామ ప్రజలను కుక్కల భారీ నుండి కాపాడాలని అధికారులను కోరుతున్నారు.

## ఘనంగా మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నార్కెట్పల్లి అక్టోబర్ 12 (క్విక్ టుడే న్యూస్ ):

నార్కట్పల్లి మండలం తొండలవాయి గ్రామపంచాయతీలో మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం అంజయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేక్ కోసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లి లచ్చయ్య, చిల్ల శ్రీరాములు, మాజీ ఉప సర్పంచ్ చింత సుధాకర్, మాజీ వార్డ్ నెంబర్ చింత విజయ్, చింత సైదులు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్, చింత నరసింహ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, చింత మహేష్, శంకర్, చింత సురేష్, చిన్నపాక సుధాకర్, చింత ప్రసాద్, ఎడమ సైదులు, ఇంత కుశల్, మేకల యాదయ్య, రెడ్డిపల్లి కృష్ణ, భద్రపైన సైదులు, రాపోలు మల్లేష్, ముద్దం కండక్టర్ స్వామి బెల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

